**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేదీ : 04-10-2021.**

# దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు

విజయవాడ నగరంలో ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో ది.07.10.2021వ తేదీ నుండి 15.10.2021వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసే భక్తులు మరియు యాత్రికుల భద్రత దృష్ట్యా ప్రణాళికాబద్ధంగా పటిష్ఠమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ మరియు నీటిపారుదల శాఖ, శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన అధికారులు మరియు ఉత్సవకమిటీ సభ్యులతో ఇప్పటికే పలు మార్లు సమీక్షలు నిర్వహించడం జరిగింది. గతంలో అవలంభించిన విధానాలు, భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి పరస్పర సమన్వయం మరియు సహకారంతో ప్రతి ఒక్కరికీ స్నేహపూర్వక వాతావరణంలో భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

ముఖ్యంగా అమ్మవారి ఆలయం వద్ద, కొండ దిగువన, క్యూలైన్లలో ప్రసాదం కౌంటర్లు, అర్జున వీధి, జల్లు స్నానాల వద్ద, కేశఖండనశాల, రైల్వేస్టేషన్, పండిట్ నెహ్రూ బస్‌స్టాండ్ మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు జేబు దొంగతనాలు, గొలుసు దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక క్రైమ్ బృందాలను ఏర్పాటు చేయడమైనది.

కోవిడ్ సందర్భంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్‌లు ధరిస్తూ, సామాజిక దూరం పాటించే విధంగా అన్ని రకాల పటిష్ఠమైన చర్యలను తీసుకుని, రోజుకు 10 వేల మంది భక్తులు ఆన్‌లైన్ ద్వారా ముందస్తుగా టికెట్‌ను బుక్ చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది. కోవిడ్ కారణంగా 10 సం॥లోపు పిల్లలు మరియు 60 సం॥లు పై బడిన వృద్ధులకు దర్శనానికి అనుమతులు లేవు మరియు భవానీలకు ఎటువంటి ప్రత్యేక మైన ఏర్పాటు లేవు, స్నాన ఘాట్‌లలో స్నానాలు చేయడం నిషేదం, భక్తుల అవసరార్థం జల్లు స్నానాలను సీతమ్మవారి పాదాల వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. సీతమ్మవారి పాదాల వద్ద శనీశ్వరస్వామి గుడికి ఎదురుగా ఫ్లైఓవర్‌కు దిగువన భక్తుల సౌకర్యార్థం కేశఖండనశాలను ఏర్పాటు చేయడం జరిగింది. కావున భక్తులు కోవిడ్‌ను దృష్టిలో ఉంచుకుని సామాజిక దూరం పాటిస్తూ మాస్క్‌లు ధరించి పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

<u>క్యూలైన్లు వద్ద భద్రతా ఏర్పాట్లు :</u>

కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి వద్ద నుండి క్యూలైన్లు ప్రారంభమై, ఘాట్‌రోడ్డు మీదుగా అమ్మవారి గుడికి చేరి, దర్శనం అనంతరం తిరిగి అర్జున వీధి మీదుగా కెనాల్ రోడ్డుకు చేరుకుంటారు. మార్గ మధ్యలో రథం సెంటర్ వద్ద క్లాక్ రూమ్‌ను మరియు చెప్పుల స్టాండును ఏర్పాటు చేయడమైనది. భక్తులు వారి బ్యాగ్‌లను, చెప్పులను, సెల్‌ఫోన్‌లను క్లాక్ రూమ్ వద్ద వశపర్చి తగు రశీదు పొందగలరు, కుమ్మరిపాలెం వైపు నుండి వచ్చే భక్తులకు హెడ్ వాటర్ వర్క్స్ ఎదురుగా గుడికి అనుకుని టోల్ గేట్ వరకు క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మరియు వారి మనోభావాలు దెబ్బతనకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దివ్య దర్శనార్థం పోలీస్ వారు సుమారు <u>**3000**</u> మందితో పటిష్ఠమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

<u>పోలీస్ సమాచార కేంద్రాలు :</u>

వివిధ ప్రాంతాల నుండి ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు ముఖ్యంగా ఆలయంలో నెలకొన్న రద్దీ ఆధారంగా భక్తులకు సమాచారం ఈ క్రింది పేర్కొన్న ప్రదేశాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

**1. కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వద్ద గల పోలీస్ కంట్రోల్ రూమ్, 2. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, 3. భవానీపురం పోలీస్‌స్టేషన్, 4. రైల్వేస్టేషన్, 5. పండిట్ నెహ్రూబస్‌స్టేషన్, 6. పోలీస్ కమీషనర్ కార్యాలయం, 7. స్టేట్ గెస్ట్ హౌస్.**

<u>కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు :</u>

ఉత్సవాల సందర్భంగా ఈ సంవత్సరం భక్తులకు సౌకర్యార్థం 1) మోడల్ గెస్ట్‌హౌస్ మరియు 2) కమాండ్ కంట్రోల్ రూమ్‌లో గల పోలీస్ కంట్రోల్ రూమ్‌ల వద్ద 24×7 ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే విధంగా ఉన్నతాధికారులు పర్యవేక్షించేలా తగు చర్యలు తీసుకోవడం జరిగింది.

*(మిగతా 2వ పేజీలో ...)*

## సీసీ, డ్రోన్ కెమేరాల నిఘా నీడలో ఉత్సవాల పర్యవేక్షణ :

భక్తుల రద్దీని, అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించేందుకు మరియు దొంగతనాల నివారణకు, కొండపై నుండి దిగువ ప్రాంతం వరకు మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసి, కమాండ్ & కంట్రోల్ మరియు కొండపై అవుట్ పోస్టులకు అనుసంధానం చేయడం ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించడం జరుగుతుంది. అలాగే ముఖ్యమైన ప్రదేశాల్లో రద్దీని పర్యవేక్షించి తద్వారా చర్యలు తీసుకోవడానికి డ్రోన్‌లను కూడా వినియోగించడం జరుగుతుంది.

అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులు మరియు యాత్రికుల భద్రతకు ప్రాముఖ్యతను ఇస్తూ నిర్దేశించిన ప్రదేశాల్లో ఇంటర్‌సెప్టర్, ఫాల్కన్ వాహనాల ద్వారా ఆయా ప్రదేశాల్లో భక్తుల రద్దీని పర్యవేక్షించడం, నేరస్థులు మరియు అల్లరిమూకలపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ప్రసాదం కౌంటర్లు, అన్నదాన ప్రదేశాలు నిర్వహించే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది. అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు అంబులెన్స్ మరియు అగ్నిమాపక వాహనాలు అందుబాటులో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

కావున విజయవాడ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరుగనున్న దసరా ఉత్సవ వేడుకల సందర్భంగా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన బందోబస్తు చర్యలను ప్రజలు, భక్తులు, యాత్రికులు మరియు మీడియా మిత్రులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన కోవిడ్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలీసు శాఖకు తోడ్పాటునందిస్తూ దసరా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతం కావడానికి సహకరించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

నగర ప్రజలకు, భక్తులకు మరియు యాత్రికులకు ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే డయల్–100కు గానీ, విజయవాడ సిటీ వాట్సప్ నెం.7328909090కు గానీ సమాచారం అందించి పోలీసు వారి సహాయ సహకారాలు పొందగలరని కోరుతున్నాము.

## దసరా ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ మళ్ళింపు ఏర్పాట్లు:

దసరా శరన్నవరాత్రి ఉత్సవములు నిర్వహించు సంర్భంగా భక్తులకు, విజయవాడ నగర ప్రజలకు మరియు విజయవాడ మీదుగా ప్రయాణించు ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా భారీ మరియు మధ్య తరహా వాహనముల రాకపోకలను మళ్లింపులు మరియు నగర ప్రజల సౌకర్యార్ధం ఏర్పాటు చేయబడిన పార్కింగ్ ప్రదేశముల వివరములు తెలుసుకొని సదరు విషయముల యందు అవగాహన కలిగి పోలీసు వారికి సహకరించవలసిందిగా కోరడమైనది.

### విజయవాడ సిటీ బస్ స్టాప్ నుండి ఇబ్రహీంపట్నం మరియు ఇబ్రహీంపట్నం నుండి విజయవాడల మధ్య ఆర్.టి.సి. బస్సుల రాకపోకల మళ్ళింపులు:

1. సీతమ్మవారి పాదాలు – పి.ఎస్.ఆర్. విగ్రహం – ఘాట్ రోడ్ – స్వాతి జంక్షన్ వరకు ఆర్.టి.సి. బస్సులు, కార్లు అనుమతించ బడవు. వాటిని కనక దుర్గా ఫ్లైఓవర్ మీదుగా పంపబడును.
2. **కార్లు, ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ రద్ధి దృష్ట్యా కుమ్మరిపాలెం నుండి అమ్మవారి గుడి మీదుగా, సీతమ్మవారి పాదాల నుండి అమ్మవారి గుడి మీదుగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించబడును.**

   **కుమ్మరి పాలెం నుంచి అమ్మవారి గుడి మీదుగా వెళ్ళు వారు,** కుమ్మరి పాలెం గుప్తా సెంటర్ – చెరువు సెంటర్ – సితారా లేదా కుమ్మరి పాలెం – గుప్తా సెంటర్ – స్వాతీ సెంటర్ – కనకదుర్గా ఫ్లైవర్ మీదుగా వెళ్ళవలెను.

   **సీతమ్మ వారి పాదాల నుండి అమ్మవారి గుడి మీదుగా కుమ్మరి పాలెం వెళ్ళు వారు కనకదుర్గా ఫ్లైవర్ మీదుగా వెళ్ళ వలెను.**

   **గద్ద బొమ్మ మీదుగా మరియు పి.సి.ఆర్ ఫ్లైఓవర్ మీదుగా కుమ్మరి పాలెం వెళ్ళు వారు** గద్ద బొమ్మ – కె.ఆర్.మార్కెట్ – బి.ఆర్.పి.రావు రోడ్ – పంజా సెంటర్ – గణపతి రావు రోడ్ – కె.టి.రోడ్ (చిట్టి నగర్ సొరంగం) మీదుగా వెళ్ళవలెను.






*(మిగతా 3వ పేజీలో ...)*

3. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారి ద్విచక్ర వాహనాలు మాత్రమే ఘాట్ రోడ్డు మీదుగా **ఓం టర్నింగ్** వరకు వెళ్ళి, అక్కడ ఉన్నటువంటి పార్క్ ప్రదేశంలో పార్క్ చేసుకొనవలెను.
4. అర్చకులు మరియు ఇతర దేవస్థాన సిబ్బంది అందరూ కూడా అర్జున వీధి గుండా వెళ్ళి మహామండపం ఎదురుగా ఉన్న రిటైనింగ్ వాల్ ప్రక్కన ఉన్నటువంటి ఖాళీప్రదేశం నందు వారి వాహనాలు పార్క్ చేసుకొనవలెను.
5 బందోబస్తుకు వచ్చిన పోలీస్ సిబ్బంది, వారి యొక్క వాహనములు మోడల్ గెస్ట్ హౌస్ వెనుక ఉన్నటువంటి పార్కింగ్ ప్రదేశంలో పార్క్ చేసుకొనవలెను.

## మూలా నక్షత్రం నాడు మళ్ళింపులు (ఇరువైపుల)

1. మూలానక్షత్రం సందర్భంగా ది.11.10.2021వ తేదీ రాత్రి 11 గంటల నుండి ది.12.10.2021వ తేదీన రాత్రి 11 గంట వరకు గద్ద బొమ్మ, కె.ఆర్. మార్కెట్ వైపు వెళ్ళు ఆర్.టి.సి. సిటీ బస్సులను పండిత్ నెహ్రూ బస్ స్టాండ్ – పి.సి.ఆర్ – చల్లపల్లి బంగ్లా – ఏలూరు లాకులు – బి.ఆర్.టి.ఎస్. రోడ్డు – బుడమేరు వంతెన – పైపుల రోడ్ – వై.వి.రావు ఎస్టేట్ – సి.వి.ఆర్. ఫ్లైఓవర్– సితార – గొల్లపూడి వై జంక్షన్ – ఇబ్రహీంపట్నం మీదుగా పంపడం జరుగుతుంది.
2. మూలా నక్షత్రం సందర్భంగా ది.11.10.2021వ తేదీన రాత్రి 10 గంటల నుండి ది.12.10.2021వ తేదీ రాత్రి 11 గంటల వరకు ప్రకాశం బ్యారేజ్ మీదుకు మరియు సీతమ్మ వారి పాదాలు, ప్రకాశం బ్యారేజ్, పి.యస్.ఆర్ విగ్రహం, ఘాట్ రోడ్డు, కుమ్మరిపాలెం వరకు ఇరువైపులా ఎటువంటి వాహనములు అనుమతించబడవు.

**దసరా శరన్నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మ వారి దర్శనార్థం విచ్చేయు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశముల వివరములు:-**

| | | | |
|---|---|---|---|
| 1. | పద్మావతి ఘాట్ పార్కింగ్, ఆర్.టి.సి. ఇన్ గేట్ ఎదురుగా |  | కార్లు |
| 2. | ఇరిగేషన్ పార్క్ (కృష్ణవేణి విగ్రహం ఎదురుగా) |  | ద్విచక్ర వాహనములు |
| 3. | గద్దబొమ్మ పార్కింగ్ కె.ఆర్. మార్కెట్ వద్ద |  | ద్విచక్ర వాహనములు |
| 4. | గాంధీజి మున్సిపల్ హై స్కూల్ పార్కింగ్ |  | కార్లు |
| 5. | రాజీవ్ గాంధి కూరగాయల మార్కెట్‌కు వెళ్ళు దారిలో పార్కింగ్ ప్రదేశం |  | కార్లు |
| 6. | టి.టి.డి. ఖాళీ ప్రదేశం పార్కింగ్ కుమ్మరి పాలెం వద్ద |  | కార్లు |
| 7. | లోటస్ అపార్ట్మెంట్ పార్కింగ్ పున్నమీ గోడ ప్రక్కన |  | ద్విచక్ర వాహనములు |
| 8. | పున్నమి ఘాట్ పార్కింగ్ |  | బస్సులు కార్లు |
| 9. | భవాని ఘాట్ పార్కింగ్ |  | బస్సులు కార్లు |

**భక్తులతో వచ్చు టూరిస్ట్ బస్సులకు మార్గము:-**

1. **హైదరాబాద్ నుండి వచ్చు భక్తుల వాహనాలు:** భవానీపురం లారీ స్టాండ్ వద్ద సర్వీస్ రోడ్ నుండి పున్నమి హోటల్ వద్ద కుడి వైపు తిరిగి పున్నమి ఘాట్‌లో పార్క్ చేయవలెను. మరియు స్వాతీ సెంటర్ నుండి కుడి వైపుకు తిరిగి భవానీ ఘాట్‌లో పార్క్ చేయవలెను.
2. **విశాఖపట్నం నుండి వచ్చు భక్తుల వాహనాలు:** రామవరప్పాడు రింగ్ వద్ద ఇన్నర్ రింగ్ రోడ్ – పైపుల రోడ్ – వై.వి.రావు ఎస్టేట్ – సి.వి.ఆర్. ఫ్లైఓవర్ – సితారా జంక్షన్ – ఆర్.టి.సి. వర్క్ షాప్ రోడ్ – పున్నమి హోటల్ – పున్నమి ఘాట్‌లో పార్క్ చేయవలెను.
3. **గుంటూరు నుండి వచ్చు భక్తుల వాహనాలు:** వారధి – ఆర్.టి.సి. ఇన్ గేట్ – కనక దుర్గా ఫ్లైఓవర్ – స్వాతి సెంటర్‌లో ఎడమ ప్రక్కకు తిరిగి పున్నమి ఘాట్‌లోకి వెళ్ళి పార్క్ చేయవలెను.
4. భక్తులు తిరిగి వెళ్ళు సమయమున పున్నమి ఘాట్ వద్దనే వారి బస్సు ఎక్కవలెను మరియు వారు వచ్చిన దారిలోనే తిరిగి వెళ్ళవలెను.

--x--